తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT

సంక్రాంతి రద్దీని 'క్యాష్' చేసుకుంటున్న ప్రైవేట్ ట్రావెల్స్ ..2లో



సంపుటి 1 సంచిక :160 ఎడిటర్: దాస శ్రీనివాస్ ప్రచురణ: హైదరాబాద్ సోమవారం 13-01-2025 వెల: 5/రూ.

# స్వామి వివేకానంద స్ఫూర్తి తో యువత ముందుకు సాగాలి:

## మాజీ మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట ప్రతినిధి, జనవరి 12 (డైలీ రిపోర్ట్):** స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలని యువతకు మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.





హిందూ మత ఔన్నత్యాన్ని, భారత దేశ సాంస్కృతిక, చారిత్రక వారసత్వం, వైభవాన్ని ప్రపంచ సర్వమత మహాసభలో స్వామి వివేకానంద చాటి చెప్పారని హరీశ్‌రావు అన్నారు. తన ప్రసంగాలతో భారత జాతిని మేల్కొల్పారని తెలిపారు. దేశ యువతలో ఆత్మ విశ్వాసాన్ని నింపడంతో పాటు వారికి కర్తవ్యాన్ని బోధించారని చెప్పారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగించాలన్నారు.అంతకుముందు ఉమ్మడి నల్గొండ జిల్లా సహా హైదరాబాద్‌లో లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టులు చేయడాన్ని, గృహ నిర్బంధం చేయడాన్ని హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడులను నిరసిస్తూ జిల్లా కేంద్రంలో చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు పోలీసులు అక్రమ అరెస్టులకు తెర లేపడం దుర్మార్గమని మండిపడ్డారు. పోలీసు బలం ఉపయోగించి, ప్రతిపక్షాలను అణిచివేయాలని చూడటం అప్రజాస్వామికమని అన్నారు. అక్రమ అరెస్టులు చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

తెలుగు దినపత్రిక డైలీ రిపోర్ట్ DAILY REPORT
సోమవారం 13-01-2025

# కాంగ్రెస్, ఆప్ దారిలోనే బీజేపీ

**డిల్లీ, జనవరి12 (డైలీ రిపోర్ట్):**

దిల్లీలో తాము అధికారంలోకి వస్తే విద్యావంతులైన నిరుద్యోగ యువతకు ఏడాది పాటు నెలకు రూ.8,500 ఇస్తామని ప్రకటించింది. యువ ఉడాన్ యోజన కింద నిరుద్యోగులకు ఈ ఆర్థిక సాయం చేయడమే కాకుండాగ, వారి నైపుణ్యాలకు అనుగుణంగా కంపెనీల్లో పనిచేసేలా చేస్తామని చెప్పింది. అయితే ఇది ఇంట్లో కూర్చినే వారికి కాదని, వారి నైపుణ్యాలు ప్రదర్శించినవారికి డబ్బులు ఇస్తామని తెలిపింది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సచిన్ పైలట్ ఆదివారం ఈ పథకాన్ని ప్రకటించారు. ఈ పథకం ద్వారా నిరుద్యోగులు వారి శిక్షణ పొందిన రంగంలో పనిలో చేరేలా ప్రయత్నిస్తామన్నారు. తద్వారా వారు వారి నైపుణ్యాలను మెరుగుపరుచుకోగలరని సచిన్ పైలట్ అన్నారు.ఇప్పటికే పలు జానాకర్షణ పథకాలను కాంగ్రెస్ ప్రకటించింది. ప్యారీ దీదీ యోజన కింద మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందిస్తామని జనవరి 8న హామీ ఇచ్చింది. 'జీవన్ రక్షా యోజన' కింద రూ.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమాను అందిస్తామని హామీ ఇచ్చింది. ఇదిలా ఉండగా, 70 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న దిల్లీలో పోలింగ్ ఫిబ్రవరి 5న జరుగుతుంది. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కింపు ఉంటుంది.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పిజెఆర్

## - కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, (డైలీ రిపోర్ట్ ) , జనవరి 12:**

శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి నగర్ లో పి.జనార్దన్ రెడ్డి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..పిజెఆర్ కార్మిక నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా పనిచేశారని అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి అనునిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడు పిజెఆర్ అని , దానికి తోడు తన రాజకీయ జీవితం ఎందరికో ఆదర్శంగా నిలిచిందని నిరుపేదలకు కూడు, గూడు ఎంత అవసరమో గుర్తించి పాపిరెడ్డి నగర్ లో కూడు, గూడు కల్పించిన మహనీయుడని కొనియాడుతూ శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ వారి సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పాపిరెడ్డి నగర్ లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, కే రమేష్, గోపాల్ యాదవ్, బస్వరాజ్, ఎస్ పి రెడ్డి, ఎం కొండల్ రెడ్డి, కుమార్, కుటుంబ రావు, సైదులు కాశీనాథ్, దానయ్య, అనిల్ ఎస్ఎఫ్ఎ నాగేశప్ప, లక్ష్మి స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక డైలీ రిపోర్ట్ DAILY REPORT
సోమవారం
13-01-2025

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తాం - ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి

## ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్యతో కలిసి అభి ఇంటీరియల్స్ మాడ్యులర్ కిచెన్ కప్ బోర్డ్ పరిశ్రమను ప్రారంభించిన ఎంపీ మహేష్ కుమార్



**ఏలూరు, జనవరి 12:(డైలీ రిపోర్ట్):**

ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు ఇండస్ట్రియల్ ఏరియాలో పిఎంఇజిపి పథకం ద్వారా నూతనంగా ప్రారంభించిన అభి ఇంటీరియల్స్ మాడ్యులర్ కిచెన్ కప్ బోర్డ్ పరిశ్రమను ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్యతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద ఆధునిక యంత్ర పరికరాల తయారీ పరిశ్రమల ఏర్పాటుకు రాయితీతో కూడిన రుణాలు మంజూరు చేస్తూ ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఆర్థికంగా బలోపేతం కావాలని ఎంపీ సూచించారు. ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ సాధారణ కార్పెంటర్ సోదరులు ప్రభుత్వ సహాయాన్ని అందుకొని పరిశ్రమను స్థాపించడం అభినందనీయమన్నారు. పరిశ్రమ అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

---

# సంస్కృతి, సాంప్రదాయాల మేళవింపు సంక్రాంతి.

* ప్రతి ఇంట్లో ఆనందోత్సాహాలు నింపాలని కోరుకుంటున్నా.
* ఎంపీ పుట్టా మహేష్ కుమార్.



**ఏలూరు, జనవరి 12:(డైలీ రిపోర్ట్):**

సంస్కృతి, సాంప్రదాయాల మేళవింపైన సంక్రాంతి పర్వదినం ప్రతి ఇంట్లో ఆనందోత్సాహాలు నింపాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆకాంక్షించారు. ఏలూరు నగర శివారు సీతాపురం కాలనీలో ఆదివారం జరిగిన సంక్రాంతి సంబరాల వేడుకలకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీతో కలిసి ఎంపీ మహేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సంక్రాంతి పర్వదినం అద్దం పట్టేలా మహిళలు వేసిన రంగవల్లులను పరిశీలించారు. రంగవల్లుల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు సీతాపురం కాలనీలో ఉద్యానవనం, కమ్యూనిటీ హాలు, బస్ షెల్టర్ నిర్మాణానికి అవసరమైన నిధులు తన ఎంపీ ల్యాండ్స్ నుంచి కేటాయిస్తానని హామీ ఇచ్చారు. కాలనీవాసులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీ మహేష్ కుమార్ పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. అనంతరం కాలనీవాసులు ఎంపీ మహేష్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీలకు శాలువాలు కప్పి సన్మానించారు.

---

# - బిఆర్ఎస్ మండల నాయకులు ముందస్తు ముందస్తు అరెస్ట్

# - ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న పోలీసుల రాజ్యం



**అనంత గిరి, జనవరి 12 :(డైలీ రిపోర్ట్):**

నిరసన తెలిపే హక్కులను కాలరాస్తూ పోలీసులు ముందుస్తు అరెస్టు లు చేస్తున్నారని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నల్లా భుపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పోలీసుల చేసిన ముందస్తు అరెస్ట్ లో భాగంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయమంటే ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎప్పుడు వస్తుందని ప్రశ్నించినందుకు శనివారం భువనగిరి లోనే బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేయించిన కాంగ్రెస్ నాయకులను తమ పార్టీ విడిచిపెట్టదని హెచ్చరించారు. ఆ దాడిని ఖండిస్తూ నిరసనలు తెలియజేస్తున్న నేపథ్యంలో పోలీసులు అనంతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టులు చేయడం అమానుషమన్నారు. కచ్చితంగా రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని స్థానిక ఎలక్షన్లో పూర్తిస్థాయిలో టిఆర్ఎస్ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకుంటుందని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క హామీ నెరవేరలేదని అలాంటి సందర్భాలను రాష్ట్ర ప్రజలు మర్చిపోరని రాష్ట్రంలో అసమర్ధ కాంగ్రెస్ పాలన నడుస్తుందని పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు అధికారం ఇవ్వకపోయినా ప్రజల పక్షాన పోరాడుతూ వారి సమస్యలను నిత్యం బహిర్గతం చేస్తూ పరిష్కరించే దిశగా పార్టీ పూనుకుందని అలాంటి చర్యలకు కాంగ్రెస్ అడ్డుకట్ట వేస్తూ ముందస్తు అరెస్టు చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. టిఆర్ఎస్ నాయకులు ప్రశ్నించే తత్వాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుందని తెలిపారు. దీనిలో భాగంగా అనంతగిరి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి , ఉపాధ్యక్షులు ఎండి అఫ్జల్ , పార్టీ సీనియర్ నాయకులు పి. వీరయ్య , బెల్లంకొండ ఏడుకొండలు , పల్లెపు శ్రీను , మారేపల్లి చార్లెస్ , హుస్సేన్, నేలకుర్తి మహేష్ , ఎబి శివ తదితరులను అరెస్ట్ చేశారు.